జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 2 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8



## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
### ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

*జగిత్యాల బ్యూరో ప్రజా జ్యోతి*

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు ) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదివారం తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.





### ప్రతి ఎకరాకి సాగునీరు అందేలా..
# పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

**రికార్డు స్థాయిలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి**

**సన్న రకం ధాన్యం 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్ లో అమ్ముకుండా చర్యలు**

**లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లి లో బహిరంగ సభ**

**10 నెలల కాలంలో 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం**

**తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగు నీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి**

**రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

*పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి )*

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ధాన్యం కొనుగోలు పై అధికారుల తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి

మిగతా 2 లో... ▸

## జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న సమగ్ర సర్వే

- ప్రజాప్రతినిధుల ఇండ్లలోనూ సమగ్ర సర్వే
- ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం
- జిల్లా కలెక్టర్ సర్వే పై ప్రతి రోజూ పర్యవేక్షణ
- ఇప్పటివరకు 3,34,227 కుటుంబాల్లో పూర్తయిన సర్వే
- కరీంనగర్ కార్పొరేషన్, పట్టణ ప్రాంతాల్లో 1,21,320 కుటుంబాలు,
- గ్రామీణ ప్రాంతాల్లో రెండు లక్షల 12,957 కుటుంబాలలో పూర్తి అయిన సర్వే
- సర్వే వివరాలను వెల్లడించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్





*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజాజ్యోతి )*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర, సామజిక, ఆర్ధిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న దని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు

మిగతా 2 లో... ▸

## ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తా...

**ముదిరాజుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై కులగణన ఎంతో అవసరం...**

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్....**



*కోనరావుపేట, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి ):*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన కానిస్టేబుల్ పోలీస్ కిష్టయ్య వర్ధంతిని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మణిపూర్ నుండి ముంబై వరకు పాదయాత్ర చేసినప్పుడు దేశంలో మనుషుల మధ్య అనేక ఆసమానతలు

మిగతా 2 లో... ▸

**రాజకీయాల్లో ట్రెండ్ సృష్టించడానికి వస్తున్నా.**

**మహాత్ముల ఆశయసాధనకై నా ప్రయాణం**

**ఉత్తర తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్గా తీర్చిదిద్దుతా**

**గెలిచాక వాగ్దానాలు నెరవేరుస్తాను.. నేను అలాకాదు ముందుగానే సేవ చేస్తున్నా**

**2వ తేది నుండి కరీంనగర్లో ఉచిత టెట్ కోచింగ్**

**కొండగట్టు జేఎన్టియుకు యూనివర్సిటీ హోదా తీసుకస్తా**

**ఎస్ఈయూ ని ఓయూకు దీటుగా తీర్చిదిద్దుతా**

**గత 10 సంవత్సరాలలో నిరుద్యోగ సమస్య పెరిగింది.**

**బారీ ఎత్తున బైక్ ర్యాలీ**

**మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి**

**వీఎన్ఆర్ వ్యక్తి కాదు...ఒక శక్తి అని కొనియాడిన వక్తలు**



### వీఎన్నార్ పట్టభద్రుల...
# ఆత్మీయ సమ్మేళనం అదరహో

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజాజ్యోతి )*

కరీంనగర్ జిల్లాకేంద్రంలోని ఎస్ఆర్ఆర్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ఆదివారం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం ఆదరహో అనిపించేలా ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేశారు. కార్యక్రమానికి ముందగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్. కరీంనగర్, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ , కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఈ రోజు పట్టభద్రులంటే ఎవరికీ పట్టని

మిగతా 8 లో... ▸

## ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తా...



(మొదటి పేజీ తరువాయి...)

కనిపించాయని, భారతదేశ సంపద దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందాలనే ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కుల గణన చేసేందుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ముదిరాజుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కులగనన ఎంతగానో తోడ్పడుతుందని, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా విద్యకు దూరంగా దూరంగా ఉన్న జాతులను అభివృద్ధి లోకి తీసుకురావడం కోసమే రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తుందని అన్నారు. ముదిరాజు లను బిసి. ఏ లో చేర్చుతామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిందనీ అన్నారు. ముదిరాజులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. కోనరావు పేట మండలంలోని ముదిరాజుల సమస్యలను పరిష్కరించేందుకు తను ఏళ్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి పిల్లలకు గురుకుల పాఠశాలలో సీట్లను ఇప్పించి, ఉన్నతమైన విద్యను అందించేందుకు వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజులు రాజకీయంగా ఎదిగేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. మల్కపేట రిజర్వాయర్ లో చేపల పెంపకానికి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు కొలకాని నాగరాజ్, బోండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి దుండిగల కిసాన్, క్యాషియర్ జెట్టి లక్మన్, నెవూరి మల్లేశం, బోయినీ దేవరాజు, మానుక సత్యం, పండుగ స్వామి, గండి నరేష్, అన్నబోయిని సురేష్, వివిధ గ్రామాల ముదిరాజ్ కులస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న సమగ్ర సర్వే

(మొదటి పేజీ తరువాయి...)

సమన్వయము తో సమగ్ర సర్వే విజయవంతంగా కొనసాగేందుకు సంపూర్ణ సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధుల ఇండ్లల్లోనూ సమగ్ర సర్వే చేపట్టామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతి రోజు ఈ సర్వే పై పర్యవేక్షస్తున్నారని తెలిపారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారని తెలిపారు. దాదాపు ఇరవై రోజులకు పైగా అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రతిపదికన ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని, ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నదని, అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 2864 మంది ఎన్యుమరేటర్లు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈ సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 3,34,227 కుటుంబాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఇప్పటివరకు కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు కొత్తపల్లి, హుజురాబాద్ చొప్పదండి, జమ్మికుంట పట్టణాల్లో 1,21,320 కుటుంబాల్లో సర్వే చేశారని తెలిపారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాల్లో 15 మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో 2,12,957 కుటుంబాల్లో సర్వే పూర్తి అయిందని వెల్లడించారు. ఈ సర్వేలో 287 పర్యవేక్షకులు, 20 మంది స్పెషల్ ఆఫీసర్లు ఈ ప్రక్రియ లో పాల్గొంటున్నారని తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో సేకరించిన సర్వే వివరాలను నమోదు చేసేందుకు మున్సిపల్ కార్యాలయాలు, మండల కేంద్రాల్లోని తహసీల్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వేకు సంబంధించిన వివరాలన్నీ నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. సర్వే చేసిన సిబ్బందిని సైతం ఆన్లైన్ ప్రక్రియలో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. సమగ్రసర్వేకు సంబంధించిన వివరాలను పారదర్శకతతోపాటు గోప్యతతో నమోదు చేస్తున్నామని అన్నారు .జిల్లా యంత్రాంగం అంతా ఈ సర్వే ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రభుత్వానికి సర్వే నివేదిక సమర్పిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.

# ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా
# పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి








(మొదటి పేజీ తరువాయి...)

ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు

**మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ..**

స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు / ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100% ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. సీఎం సభకు పెద్దఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటూ, కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి సానుకూలంగా ఉన్న పనులను సంబంధిత ఎమ్మెల్యే లతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ & ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. రోళ్ళవాగు పై క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉంది, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశం పై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి భూ సేకరణ కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని, గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్‌డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని మంత్రి సూచించారు. పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని, వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు.

**మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,**

సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. వరదల సమయంలో మరమ్మత్తుకు గురైన చెరువులను బాగు చేయాలని, జిల్లాలో ఉన్న చిన్న లిఫ్టుల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానేళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు, మలక్ పేట రిజర్వాయర్ కాలువ, అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు. అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్యమంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంబరాలపై ఆనందం వ్యక్తం చేసిన జువ్వాడి కృష్ణారావు

**– కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వం...**

**– ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నాం...**

**– ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ 175 వేల కోట్ల బ్యాంకు బకాయి ప్రభుత్వం చెల్లించింది...**

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



*కోరుట్ల డిసెంబర్ 01 ప్రజాజ్యోతి*

కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా నిర్వహించిన రైతు సంబరాల్లో రైతులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని కొన్ని సాంకేతిక కారణాల వల్ల మిగిలిన రైతులకు కూడా త్వరలోనే రుణమాఫీ చేస్తామని శనివారం నిర్వహించిన రైతు పండుగలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేయడం జరిగిందన్నారు రుణమాఫీ కాకుండా మిగిలి ఉన్న 2740 కోట్ల రుణమాఫీ త్వరలోనే పూర్తి చేస్తామని రైతు బీమాతో పాటు సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని కేవలం అయిలాపూర్ గ్రామంలోనే 44 మంది రైతులకు 3376 క్వింటాళ్ల వరి ధాన్యానికి 16 లక్షల 88 వేల 100 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలో 15957 మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వమని రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సూచన మేరకు 4 బ్యాంకుల్లో ఉన్న 175 కోట్ల రుణాన్ని ప్రభుత్వం చెల్లించిందని మిగతా 25 వేల కోట్లు మేనేజ్మెంట్ వారు చెల్లించడం జరిగిందన్నారు త్వరలోనే ఫ్యాక్టరీ పున ప్రారంభం కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు ఎన్నికల్లో వచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఆరోగ్య శ్రీ 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం 40 శాతం మెస్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు కోరుట్ల పట్టణంలో త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుందన్నారు ఎన్ఆర్ఐజిఎస్ నుంచి 5 కోట్ల రూపాయలు ఏస్ డి ఎఫ్ నుంచి 10 కోట్ల రూపాయలు చిన్న చిన్న మౌలిక వసతుల కోసం ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందన్నారు అంగన్వాడీల కోసం 12 లక్షల రూపాయలతో అంగన్వాడి భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు రైతుల సౌకర్యార్థం వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని అందులో డ్రిప్ ద్వారా నీటిని పొదుపు చేయవచ్చునన్నారు గల్ఫ్ దేశంలో మృతి చెందిన గల్ఫ్ బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయల మంజూరు చేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కోరుట్ల నియోజకవర్గంలో మృతి చెందిన 8 మంది గల్ఫ్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు మృతుల కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు రైతు బీమా కూడా కొనసాగుతుందని అలాగే అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల కోసం ఇన్సూరెన్స్ కూడా చేయడం జరిగిందన్నారు విద్య వైద్యంపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ సమావేశంలో కోరుట్ల పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి, పుల్లూరి వెంకటేష్ గౌడ్, ఎంఏ నయిం, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ,కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, సోగ్రాభి, కట్కమ్ దివాకర్, చిట్యాల లక్ష్మీనారాయణ,కాసా సంజీవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల గంగాధర్ ,నేతి శ్రీనివాస్, తెడ్డు విజయ్, సోహైల్,నసీర్ షేక్,మహ్మద్ రసూల్, బుస రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో నేర్చుకున్న విషయాలను నిత్యజీవితంలో అన్వయించుకోవాలి

**జిల్లా విద్యాధికారి సి. హెచ్. వి. ఎస్. జనార్దన్ రావు**

**రెండవ రోజు బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు అనూహ్య స్పందన**






*కరీంనగర్ రూరల్, డిసెంబర్ 1, (ప్రజాజ్యోతి)*

నిన్నటి నుండి రేపటి వరకు స్థానిక కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లాలోని పాఠశాలల నుండి అనూహ్య స్పందన వచ్చింది.ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల నుండి దాదాపుగా 1150 మంది ఈ ప్రదర్శనను తిలకించడం జరిగింది అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు పుర ప్రజలు కూడా వచ్చి ఈ వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడం అనేది చాలా గొప్ప విషయంగా చెప్పవచ్చు.రెండవ రోజు సైన్స్ ఫెయిర్ లోని అన్ని ప్రదర్శనలను తిలకించిన జిల్లా విద్యాధికారి సి.హెచ్.వి.ఎస్.జనార్ధన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో నేర్చుకున్న విషయాలను నిత్య జీవితానికి అనువదించుకోవాలని అనువదించుకోవాలని అప్పుడే నేర్చుకున్న అంశాలకు సార్ధకత వస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి విద్యార్థితో ముచ్చటించారు విద్యార్థులు చేసిన మోడల్స్ ను పరిశీలించి అవి ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకున్నారు. అంతే కాకుండా చిన్నచిన్న విషయాలను కూడా లోతుగా పరిశీలించి వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కోణాన్ని అర్థం చేసుకోవాలని, ప్రతిదీ శాస్త్రీయంగా ఆలోచించడం అలవాటు చేసుకుంటే అభివృద్ధి వైపు మన అడుగులు పడతాయని ఆయన తెలిపారు.తదనంతరం సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటున్న విద్యార్థులకు సుస్థిర భవిష్యత్ కోసం ఆరోగ్య సంరక్షణలో చిరుధాన్యాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది.66 మంది విద్యార్థులు పాల్గొన్నారు.జవహర్ బాల భవన్ విద్యార్థులచే ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులందరిని ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ ఫాతిమా రెడ్డి,డి.సి.ఇ.బి.సెక్రెటరి మారం స్వదేశీ కుమార్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్ రెడ్డి,ఏనుగు ప్రభాకర్ రావు,గాజుల రవీందర్,నంది శ్రీనివాస్, కె.ఎస్ అనంతాచార్య, యం.ఇ.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ కి ఘన నివాళి అర్పించిన ముదిరాజ్ సోదరులు



*ప్రజాజ్యోతి జగిత్యాల డిసెంబర్ 1*

పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక మంచి నీళ్ల బావి చౌరస్తా వద్ద పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారికి ఘన నివాళి అర్పించడం జరిగింది. మొట్టమొదటిసారిగా ప్రత్యేక తెలంగాణ కోసం తను ఆత్మ బలిదానం చేసుకోవడం జరిగింది కావున వారికి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నీలం పెద్దులు పట్టణ అధ్యక్షుడు జంగిలి రాజేష్ కౌన్సిలర్ పంబాల రాము, బొజ్జ రామకృష్ణ, పెండల నవీన్, కొక్కు రాజేందర్ కట్ట గంగాధర్, నారవేణి హరికృష్ణ, జైనపురం గణేష్, జంగిలి భూమయ్య ,గండి గంగరాజం జంగిల్ గంగమల్లు ,జికూరి రాములు మరియు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# దేశాయిపేట ఎం ఆర్ పి ఎస్ కార్యవర్గం



*చొప్పదండి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):*

రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామ ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ తెలిపారు. అధ్యక్షునిగా కాంపల్లి చంద్రయ్య మాదిగ,ఉపాధ్యక్షులుగా ఆసంపల్లి అంజయ్య మాదిగ ను ఎన్నుకున్నారు. సభ్యులుగా సంటి బాబు మాదిగ, కసపాక గంగ స్వామి మాదిగ, కట్కూరి అనిల్ మాదిగ, గజ్జల గంగయ్య మాదిగ, పులిపాక అజయ్ మాదిగ, కసాపక రవి మాదిగ, కాశపాక అనిల్ మాదిగ, పులిపాక బాబు మాదిగ, చంటి గంగయ్య మాదిగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన చంద్రయ్య మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ కు ధన్యవాదాలు తెలిపారు. సంఘం పటిష్టత కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు మాదిగ పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులకు సన్మానం



*చొప్పదండి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):*

చొప్పదండి శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య, డోలక్ కళాకారుడు రాజును సన్మానించారు. కరీంనగర్లో ప్రముఖ వైద్యుడు చెవి ,ముక్కు ,గొంతు స్పెషలిస్ట్ డాక్టర్ రమణాచారి గృహంలో మహా పడిపూజ నిర్వహించారు. జిల్లా ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య తన మధుర గానంతో భక్తులను అలరించారు. రాజు డోలక్ నైపుణ్యం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వీరిరువురిని శాలువాలతో సత్కరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చొప్పదండి,డిసెంబర్1 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల రవి అనే గీత కార్మికుడు ఇటీవల అకాల మరణం చెందాడు. బాధిత కుటుంబానికి గౌడ యువజన సంఘం సభ్యులు రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. పొడాల శ్రీనివాస్, పొడాల సతీష్ 25 కేజీల చొప్పున బియ్యం అందించారు. గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య, గౌడ యువజన సంఘం నాయకులు బూరుగు నరేష్ ,బూరుగు శ్రీనివాస్, బూరుగు శ్రీనాథ్, పవుడాల శ్రీనివాస్, కట్ల రాజు, గుర్రం సాయి ,పూదరి మధు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించాలి - ఎస్సై కొట్టె ప్రసాద్



**రామగిరి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి ):**

క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో కానిస్టేబుళ్లు విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై కొట్టె ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని కమాన్పూర్ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరిన 08 మంది నూతన కానిస్టేబుళ్లకు ఆదివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఎస్సై కొట్టే ప్రసాద్ మాట్లాడుతూ పై అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. క్రైమ్ జరిగిన చోట తప్పకుండా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై కలుపుగోలుగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రతిక్షణం అలర్ట్ గా ఉండాలని అన్నారు. ముత్తె ప్రకాష్ కందుకూరి వంశీకృష్ణ,జొన్న రాజేష్ కుమార్,నర్మెటి వినోద్,కల్లేపల్లి శ్రీనాథ్, షేర్ల సరిత, బంగారు సంగీత, ఎలుకపల్లి జాహ్నవి లు విధుల్లో చేరారు.

## స్వయంకృషి ప్లంబింగ్ ఎలక్ట్రిషన్ పెయింటింగ్ అధ్యక్షులుగా బోయిని సంపత్

**★ ఉపాధ్యక్షుడిగా కాశపాక లక్ష్మణ్,కోశాధికారిగా సుంకే సుధాకర్ లు ఎన్నిక**

**చిగురుమామిడి డిసెంబర్ 01(ప్రజాజ్యోతి ):**

స్వయంకృషి ప్లంబింగ్ ఎలక్ట్రిషన్ అండ్ పెయింటింగ్ నవాబుపేట(అండర్ సీఐటీయూ )నవాబుపేట గ్రామ శాఖ తాజా మాజీ అధ్యక్షులు బోయిన వేణు,ఉపాధ్యక్షులు కొడ ముంజ రవి,సుంకే సుధాకర్,సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిని ఆదివారం ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా బోయిని సంపత్, ఉపాధ్యక్షులుగా కాశపాక లక్ష్మణ్,కోశాధికారిగా సుంకే సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బోయిని వేణు తెలిపారు.అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ,సంగం అభివృద్ధికి ఎల్లవేళల కృషి తోడ్పాటునిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.సంఘ సభ్యులకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా అందుబాటులో ఉండి తన వంతు సహాయం చేస్తానని చెప్పారు.నూతన అధ్యక్షుడు సంపత్ కు సభ్యులందరు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బోయిని సంజీవ్, కాశపాక చిన్న సంపత్,కాశపాక చిన్న సంపత్, కాశపాక శంకర్, బోయిని మహేందర్, బోయినీ అజయ్,అన్నబోయిన ప్రేమ చందర్, బోయిని దేవేందర్, బోయిన్ సుమన్,తదితరులు పాల్గొన్నారు.



# షానగర్- కొత్తపల్లి రోడ్డు పూర్తి చేయకుంటే ఎస్ ఇ కార్యాలయం ముట్టడి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**

**చొప్పదండి,డిసెంబర్1 (ప్రజాజ్యోతి ):**



భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో షానగర్ –కొత్తపల్లి రోడ్డు గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ షానగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్తపెల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు 2.14 కోట్ల రూపాయల తో మంజూరు అయిందని తెలిపారు. అయితే ఇంతవరకు కూడా పూర్తి చేయలేదని,రోడ్డు పూర్తి చేయక పోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పలు గ్రామాల ప్రజలు ఆ రోడ్డు మీద పడి ప్రమాదాల బారిన పడ్డారని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ఎవరు భరోసా కల్పిస్తారని ప్రశ్నించారు.వారి కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే రోడ్డు పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలని హెచ్చరించారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరుపున ఈ నెల 3 వ తేదీన ఎస్ ఇ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపీటీసీ మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధిలో పాడిపరిశ్రమ ముఖ్యపాత్ర

**★ ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...**

**★ శిబిరం ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..**

**చిగురుమామిడి డిసెంబర్ 01(ప్రజాజ్యోతి )**



రైతుల ఆర్థికాభివృద్ధిలో పాడిపరిశ్రమ ప్రాధాన్యత ముఖ్యపాత్ర పోషిస్తుందని,గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు సూచించారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట,సుందరగిరి గ్రామాల్లో పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ,కోరుట్లలోని వెటర్నరీ కళాశాల,పశు వైద్యం,పశుసంవర్ధక శాఖ కరీంనగర్ జిల్లా వారి సహకారంతో జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించారు.ముఖ్య అతిథులు గా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు హాజరై పశువైద్య శిభిరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం పశు సమర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ ఆవులు,గేదెలు, గొర్రెలు,మేకలు,కోళ్లు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని,గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పశువుకు అన్ని రకాల టీకాలు వేసుకోవాలని, సమీకృత దాన వాడి ఎక్కువ పాలు దిగుబడి పొందాలని సూచించారు.చూడలకు నట్టల నివారణ మందులు, పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, కృతిమ గర్భధారణ, సాధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు.ఈ శిబిరంలో 82పశువులకు గర్భ పరీక్షలు,గర్భాశయ వ్యాధులకు సంబంధించిన చికిత్సలు,322మందుల చికిత్సలు,5శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు పశు వైద్య శాఖ అధికారులు తెలిపారు.పశు పోషణలో ఖనిజ లవణ మిశ్రమం ప్రాముఖ్యతను వివరించారు.ఈ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశువులకు ప్రబలుతున్న వివిధ వ్యాధులు, వాటి నివారణ చర్యలు,నూతన నిర్వహణ పద్ధతులు,పలు అంశాలపై రైతులకు ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్తలు అవగాహన కల్పించారు.పాడి రైతులకు మినరల్ మిక్స్ మెంట్ ప్యాకెట్లు,నట్టల మందులు, వివిధ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.రైతుల నుంచి వస్తున్న స్పందన పట్ల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి శ్రీనివాస్,కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అసోసియేట్ డీన్, డాక్టర్ వేణుగోపాలరావు,పాల కేంద్రాల అధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్,తిరుపతి,పాలకేంద్రం రూట్ సూపర్వైజర్ సీతా రవి,కరీంనగర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సకారం,డాక్టర్ అంబికా,డాక్టర్ శ్రీనివాస్,ఇతర అధ్యాపకులు 71మంది విద్యార్థులు జంతు హస్బెండరీ విభాగం వైద్యులు డాక్టర్ విజయ్ భాస్కర్,డాక్టర్ సాంబరావు, పాల కేంద్రం డైరెక్టర్లు గూళ్ల నాగరాజు, కాషవేణి రాజయ్య,మర్రి ఐలేష్,మర్రి బాలయ్య,పొతరవేణి రాజయ్య,సంధి రాంరెడ్డి,రవి,చంద్రయ్య,కార్యదర్శి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమ తొలిఅమరుడు పోలీస్ కిష్టయ్య..

**★ సైదాపూర్ లో ఘనంగా తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కృష్ణయ్య వర్ధంతి వేడుకలు..**

**సైదాపూర్ డిసెంబర్ 01(ప్రజాజ్యోతి )**



తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం కేంద్రంలో వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు కోసం క్రిష్టియ చేసిన త్యాగాన్ని స్మరిస్తూ పోలీస్ కృష్ణయ్య అమరహే అంటూ నినాదాలు చేశారు.గత ప్రభుత్వం వారికి విగ్రహం ఏర్పాటు చేయాలని చెప్పి కూడా చేయలేకపోయిందని,ఈ ప్రభుత్వమన్న చేయాలని ముదిరాజులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య ముదిరాజ్,మహాసభ మండల అధ్యక్షులు రేగుల అశోక్,మండల ప్రధాన కార్యదర్శి, గుళ్ల అశోక్,ముదిరాజ్ మహాసభ యూత్ నియోజకవర్గ ఇన్చార్జ్ మద్ది పవన్ ముదిరాజ్,గుళ్ల అజయ్ ముదిరాజ్,తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులు వస్తాదుల సదానందం,సైదాపూర్ గ్రామ అధ్యక్షుడు నెల్లి రాములు,దుద్దెనపల్లి అధ్యక్షులు పెసరు సంపత్,గుల్ల సారయ్య,నీర్ల వెంకటరాజం ,బోళ్ల సమ్మయ్య,నెల్లి సదానంద,నీర్లమల్లేష్,నెల్లి శ్రీనివాస్,గాలిబు రమేష్, పోలుదాసరి ప్రవీణ్ , మామిడి సురేష్,నెల్లి అశోక్, గుళ్ల హరీష్, బొల్లి సురేష్,గుల్ల రాజు,మద్ది రాజు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు సైనిక్ విద్యార్థి ఎంపిక

**చొప్పదండి,డిసెంబర్1(ప్రజాజ్యోతి ):**

మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జరిగే జాతీయ హాకీ పోటీలకు రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థి పి. దుర్గరాజ్ ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ కెసి రావు తెలిపారు. అండర్–14 విభాగంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొంది జాతీయస్థాయికి ఎంపికైనట్లు వివరించారు.



# డాక్టర్ పేట భాస్కర్ ను పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం





**కోరుట్ల ,డిసెంబర్ 01 ప్రజాజ్యోతి**

ఈ మధ్యనే ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో కాలుకు గాయమై ఇంట్లో విశ్రాంతి పొందుతున్న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ను తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ నేత, న్యాయవాది దాసర్ల శ్రీశైలం పరామర్శించారు.ఆదివారం కోరుట్ల పట్టణంలోని పేట భాస్కర్ నివాసం కు వచ్చిన దాసర్ల శ్రీశైలం ఆయనను పరామర్శించారు.ప్రజాగొంతుకగా నిరంతరం ఉద్యమించే నేతకు ఇలా జరగడం బాధాకరమని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని తొందరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఈసందర్భంగా మొదటి సారి తన ఇంటికి వచ్చిన శ్రీశైలం ను భాస్కర్ ఘనంగా సన్మానించారు.

**– తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి...**

అమరుల బలిదానాల పునాదుల మీద సిద్ధించిన తెలంగాణలో గత కేసీఆర్ పాలనలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని అలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తో కలిసి పాత్రికేయులతో శ్రీశైలం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని, ప్రజాపాలనలో ప్రకటించిన రెండు వందల ఐబై గజాల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలన్నారు. అదే ప్రధాన లక్ష్యంతో గత అక్టోబర్ మాసంలో అదిలాబాద్ నుండి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు ఉద్యమకారుల సంఘం పాదయాత్ర చేసిందని దానికి ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు పేట భాస్కర్ సంపూర్ణ మద్దతు ఇచ్చిందిగుర్తు చేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని లేని పక్షంలో మరోసారి ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి 15 వరకు మక్తల్ నుండి వయా కొడంగల్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు పాదయాత్ర కొనసాగిస్తామన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం తెలంగాణ ఉద్యమకారుల సంఘం పక్షాన పోటీ చేస్తామని దాసర్ల శ్రీ శైలం స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మున్నునుకాపు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు షాహేద్ ,మహ్మద్ షేక్, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు శనిగారపు రాజేష్, నాయకులు పడిగల అజేయ్, గణేష్ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ మద్దతు కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ డిఎస్పీ మధనం గంగాధర్





**జమ్మికుంట,డిసెంబర్1,ప్రజాజ్యోతి:**

పట్టభద్రులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తానని మాజీ డిఎస్పీ మధనం గంగాధర్ అన్నారు..ఆదివారం ఉదయం హుజూరాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట హుజురాబాద్ పట్టణాల వాకర్ అసోసియేషన్ సభ్యులతో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పై ముఖాముఖి గా చర్చించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను చిన్ననాటి నుండి పేపర్ బాయ్గా సంచారజీవిగా ఎన్నోకష్టాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి ఎస్సైగా సీఐగా డీఎస్పీగా తను సాధారణ ప్రజలకు నిరుపేదలకు అండగా నిలుస్తూ సేవలు అందించాలని ఇంకా 12 సంవత్సరాల సర్వీసు ఉన్నప్పటికీ తన ఉద్యోగానికి రాజీనామా చేసి సామాన్యులకు న్యాయం జరిగే విధంగా ఉండేందుకే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని పట్టభద్రులకు ఉద్యోగ కల్పనకు తను తోడ్పడుతానని,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని రెండు పట్టణాలకు సంబంధించిన వాకర్స్ ని ని కోరారు. వాకర్స్ కూడా సానుకూలంగా స్పందించి మా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపులో మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వాకర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలోబేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుర్పాటి లింగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరిగిరి సంపత్ కుమార్,వానరాశి జాన్,రేవల్లి వెంకటేష్,చింతల అంజి, తూర్పాటి రాజు, తూర్పాటి చిన్న,భూతం అంజి,మోటం రామ్ కుమార్,తూర్పాటి రా,జు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు సింహ గర్జనకు తరలిన నాయకులు

**హుజురాబాద్, డిసెంబర్ 1, ప్రజా జ్యోతి :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను మానుకోవాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులో జరిగే మాల మహానాడు సింహ గర్జనకు వందలాదిగా నియోజకవర్గం నుండి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగానే కాకుండా, దళితుల ఐక్యత కోసం మాల మహానాడు కృషి చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటూ వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓట్లు వేసి కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇప్పుడు మాలలకు అన్యాయం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇకనైనా వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోకపోతే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మాలల ఐక్యతతోనే ఎస్సీ వర్గీకరణకు చరమగీతం పాడాలని అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం అన్యాయం అన్నారు .రాజకీయ దురుద్దేశంతోనే మాల, మాదిగలను విడదీస్తున్నారని మండిపడ్డారు. మాలలంతా ఐక్యతతో ముందుకు సాగకపోతే మనుగడ కష్టంగా మారుతుందన్నారు.కేంద్ర ,రాష్ట్రప్రభుత్వాలు ఇప్పటికైనా వర్గీకరణ పై పునరాలోచించుకోవాలని, తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తొగరు స్వామి, రాష్ట్ర కార్యదర్శి పసుల స్వా మి, మాల మహానాడు ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పాక సతీశ్, భోగం దశరథం, తొగరు బుచ్చయ్య, జూపాక శ్రీనివాస్, కాయితరాములు, వేముల పుష్పలత, సొల్లు సునీత, తోగరు బిక్షపతి, బత్తుల సమ్మన్న, కోడిగుటి ప్రవీణ్, సిరిమల రాజు, కత్తరమల సదానందం, పోతుల సంజీవ్, ఎడ్ల బక్కయ్య, ఎడ్ల భాస్కర్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రాక సందర్భంగా సన్నాహక సమావేశం



**చొప్పదండి ,డిసెంబర్ 1 ( ప్రజాజ్యోతి ):**

ఈనెల 4న పెద్దపల్లికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసే బహిరంగ సభకు మండలం నుండి భారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయించారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, మండల కాంగ్రెస్ నాయకులు గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, తోడేటి డేవిడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, కళ్యాణపు శ్రీనివాస్, మావురం రాములు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు



**చొప్పదండి ,డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి ముదిరాజ్ సంఘం భవనంలో ఆదివారం తెలంగాణ మలిదశ తొలిఅమరుడైన పుట్టకొక్కులఅలియాస్ (పోలీస్) కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కిష్టయ్య త్యాగాన్నిస్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ఉపాధ్యక్షులు నూనె శేఖర్, ప్రధాన కార్యదర్శి పిట్టల సంపత్, గణవేని లచ్చయ్య, సుంచు శ్రీను, ఉత్తర్ల శ్రీను, కీర్తి కనకయ్య, పిట్టల ఎల్లయ్య, సుంచు కొమురయ్య, పిట్టల తిరుపతి, పిట్టల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలి

**– పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మధనం గంగాధర్**

**హుజురాబాద్, డిసెంబర్ 1, ప్రజా జ్యోతి :**

పట్టబద్రుల కోసం పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని, తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా సేవ చేసేందుకు ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నానని మధనం గంగాధర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్, జమ్మికుంట వాకర్స్ తో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. నిరుద్యోగుల పక్షాన నిలబడి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు. మొట్ట మొదటిసారి హుజురాబాద్ కు విచ్చేసిన డీఎస్పీ మధనం గంగాధర్ ను బేడ బుడగ సంఘం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరిగిరి సంపత్ కుమార్, వనరాశి జాన్, రేవల్లి వెంకటేష్, చింతల అంజి, తూర్పాటి రాజు, తూర్పాటి చిన్న, భూతం అంజి, మోటం రాంకుమార్, తూర్పాటి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఊరు-వాడ ఉత్సాహంగా వజ్రోత్సవాల ఆట,పాట



**చొప్పదండి,డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పమేలసత్పతి సూచనలతో సాంస్కృతిక సారథి కళాబృందం సంక్షేమ పథకాలపై ఆట,పాటలతో పల్లె పల్లెకు ప్రచార యాత్ర కొనసాగిస్తున్నారు. గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామంలో కళాకారులు 6 గ్యారంటీల పై పాటల రూపంలో ఉత్తేజపరుస్తూ వివరించారు.ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్నసమగ్రకుటుంబ సర్వే పై ప్రజలను ఎలాంటి ఆందోళనవసరం లేదని తెలిపారు. ప్రభుత్వాధికారులే సర్వే నిర్వహిస్తున్నారు కాబట్టి ప్రజలు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళి,కైరి తిరుపతి,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,పుల్ల శ్రావణ్,సోనీ పటేల్, కంసాని ఉదయ, పంతంగి అర్చన గౌడ్,చిలుమల రాధ,గసికంటి సంధ్య,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన పట్టబద్రులు



**హుజురాబాద్, డిసెంబర్ 1, ప్రజా జ్యోతి:**

ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డికి మద్దతుగా కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి పట్టభద్రులు భారీగా తరలి వెళ్ళారు. ఈ సంధర్బంగా పట్టభద్రులు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్ననరేందర్ రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీగా కరీంనగర్ కు స్వచ్ఛందంగా వెళ్తున్నామన్నారు. ఆయన గెలుపు కోసం అధిక సంఖ్యలో పట్టభద్రులు కలిసికట్టుగా ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రే శ్రీధర్ రెడ్డి,కొండాల్ రెడ్డి,రవికిరణ్ రెడ్డి,ఉమాశంకర్, పట్టభద్రులు పాల్గొన్నారు.

## రైతులు విత్తనాలు కొనే ముందు తగిన జాగ్రత్తలు పాటించండి

### యువత బంగారు భవిష్యత్తుకై బాటలు వేయాలి..ఎస్సై జి నరేష్

**ముత్తారం డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఓడేడు గ్రామంలో ఎస్సై గోపతి నరేష్ గ్రామంలోని రైతులుతో ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఈ కాలం విత్తనాలు కొనే రైతులు వ్యవసాయ విత్తనాలు కొనుగోలు చేసే ముందు వ్యవసాయ ఉత్పత్తిదారుల,నాణ్యమైన విత్తనాలు సిడ్ పై వివరాలు తెలుసుకుని కొనుగోలు చేయాలని రైతులకు తెలిపారు, తల్లిదండ్రులు పిల్లల చదువులపై దృష్టి సారించి, ముఖ్యంగా ఆడపిల్లలు గమనిస్తూ ఉండాలని అన్నారు విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా సైబర్ క్రైమ్ గురైతే 1093 సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.



## నా మీద కోపం ఉంటే జైల్లో పెట్టండి పేదవాడి జోలికి వస్తే ఊరుకోను

- కొంతమంది జోకర్లు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- హైడ్రా పేరుతో అధికారులు మితిమీరితే వారి డెడ్రా అవుతుంది
- నేను క్రికెట్ ఆడే రోజులు మళ్లీ గుర్తుకొస్తున్నాయి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్, డిసెంబర్ 1, ప్రజా జ్యోతి:**

తనమీద కోపం కాంగ్రెస్ ప్రభుత్వానికి కోపం ఉంటే జైల్లో పెట్టిన పర్వాలేదని, పేదవాడి జోలికి వస్తే ఊరుకోనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికోసం రెడ్డి హెచ్చరించారు. ఆదివారం హు జురాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు బహుమతి ప్రధాన ఉత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథి హాజరై మాటడారు. హుజురాబాద్ క్రీడాకారుల కోసం ఎంతో ఆలోచించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి పది కోట్లు తీసుకువచ్చానని అన్నారు.ఏప్రిల్ 28 2023లో స్పోర్ట్స్ గ్రౌండ్ కు 10 కోట్ల రూపాయలకు టెండర్ కూ డా ఇవ్వడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మినీ స్టేడియం కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రౌండ్ ఏర్పాటును అడ్డుకుందని, అభివృద్ధిని అడ్డుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం వస్తుందో అర్థం కావడం లేదన్నారు. క్రీడాకారులు అంటే తనకు ప్రాణం అని క్రీడలు తన గుండెకాయ అని అన్నారు. తాను ఒక క్రీడాకారుని అయినందుకు హుజురాబాద్ లో కూడా ఎంతో మంది క్రీడాకారులు ఎదగాలని ఉద్దేశంతో మినీ స్టేడియాన్ని ఏర్పా టు చేసేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికీ కాంగ్రెస్ అడ్డుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏదైనా కోపం ఉంటే కోపం ఉంటే తనమీద తీర్చుకోవాలి తప్ప క్రీడాకారుల మీద కాదన్నారు. కొంతమంది జోకర్లు 10 కోట్ల రూపాయలను తాను తీసుకువస్తే కేవలం 10 లక్షలు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రౌండ్ కు కేటాయించింది 10 లక్షలు కాదని 10 కోట్లను గుర్తించాలన్నారు. మినీ స్టేడియం కు అన్ని విధాల టెండర్ అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పని ఎందుకు ఆపుతుందో చెప్పాలన్నారు. కొంతమంది జోకర్లు వాకింగ్ ట్రాక్ కోసం పది లక్షల కేటాయించామని చంకలు గుద్దుకుంటున్నారని బీఆర్ఎస్ హయాంలో వాకింగ్ ట్రాక్ కోసం రెండు కోట్ల కేటాయించామన్నారు. హుజరాబాద్ లో అద్భుతమైన గ్రౌండ్ ఏర్పాటు చేయాలని తాను కన్న కలలన్నీ కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లింది అన్నారు. ప్రతి కీర క్రీడాకారునికి అన్న అంటే నేనున్నానని ఎప్పటికీ స్పందిస్తానని హామీ ఇచ్చారు.హుజురాబాద్ లో కూడా హైడ్రా పేరుతో ప్రతాపవాడ, కిందివాడకు సంబంధించి పరిశీలన జరిగినట్లు తెలుస్తుందని, హైడ్రా పేరుతో ఏదైనా పేదవాడి ఇంటిని కూలగొట్టాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా అధికారులు అత్యుత్సాహంతో పేదవాళ్ల ఇళ్ల జోలికి వస్తే రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విషయం మర్చిపోవద్దని అన్నారు. హైడ్రా పేరుతో అధికారులు మితిమీరితే తర్వాత వారి డెడ్రా అవుతుందని హెచ్చరించారు. హైడ్రా పేరు తో పేదవాడి ఇంటికి వచ్చి బెదిరిస్తే ఒక్క ఫోన్ కాల్ చేస్తే ఏ రాత్రి అయినా సరే వచ్చి మీతోనే అక్కడే పడుకుంటానని హామీ ఇచ్చారు.తన చిన్ననాటి నుంచి ఇదే మట్టి మైదానంలో ఆటలు ఆడుతున్నాం తప్ప టర్ఫ్ గ్రౌండ్లో ఆడేది ఎప్పుడు అని ఆయన ప్రశ్నించారు. హు జరాబాద్ లో ని ప్రతి క్రీడాకారుడు మినీ స్టేడియం కోసం ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజాప్రతినిధులను నిలదీయాలని అ న్నారు. క్రీడాకారులంతా మరింత ఎ ద గాలని ఆకాంక్షించారు. హాకీ జాతీయ క్రీడా అని దీంతో ఒలింపిక్స్ లో కూడా మెడల్ సాధించాలని ఆయన క్రీడాకారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ మా జీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షు డు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్ల పల్లి శ్రీనివాస్, హాకీ కోచులతోపాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనకు తరలివెళ్లిన నాయకులు

**రామగిరి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

మాలల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆదివారం హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న మాలల సింహ గర్జన బహిరంగ సభకు కమాన్ పూర్ మండల కేంద్రం నుండి మాల సంఘం నాయకులు తరలివెల్లారు. ముందుగా కమాన్ పూర్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ధిపొందిన (59) షెడ్యూల్ కులాల వారిగా వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను కులాల వారిగా బహిర్గతం చేయాలని, రాష్టంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 నుంచి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బందు లబ్ధిదారుల జాబితాను కులాల వారిగా విడుదల చేయాలని, గురుకుల, ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ధిపొందిన మాల, మాదిగ ఉప కులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అలాగే మాలాల పలు న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, గుర్రం లక్ష్మిమల్లు, అంబటి కనకయ్య, దాసరి రామచంద్రం, మట్ట నర్సయ్య, మట్ట రాజయ్య, భూపెల్లి మల్లేష్, దాసరి భీమయ్య, దాసరి గట్టయ్య, కూనమళ్ళ రాజనర్సు, గంధం కృష్ణ, మట్ట శంకర్, మెరుగు కుమార్, గోస్కి లింగయ్య, మహేందర్, శ్రీహరి, మంగ సంతు, ఆటో నర్సయ్యలతో పాటు తదితరులు ఉన్నారు.



## వన్యప్రాణుల సంరక్షణ పై గ్రామస్తులకు అవగాహన

### చందుర్తి మల్యాల రేంజ్ ఆఫీసర్ ఎం.డి ఖలీలోద్దీన్...

**కోనరావు పేట, డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి):**

రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలో కరీంనగర్ డివిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మల్యాల రేంజ్ ఆఫీసర్ ఎండి ఖలీలోద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం అటవీ వన్యప్రాణుల సంరక్షణ మరియు అడవులలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలు నివారణపై గ్రామస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈసందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఖలిలోద్దీన్ మాట్లాడుతూ గ్రామస్తులు ఎవరు వన్యప్రాణులను వేటాడకూడదని, అడవులను నరికివేసి పోడు వ్యవసాయం చేయకూడదని ఒకవేళ చేసినట్లయితే కేసులు నమోదు చేస్తామని అన్నారు.




ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి పల్లె శ్రీనివా,స్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కే సుదర్శన్, బి అభిషేక్ రావు బెస్ క్యాంప్ సిబ్బంది బలరాం, సతీష్ వాచర్లు కాశయ్య తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 01 ప్రజా జ్యోతి:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో ఆదివారం 7వ వార్డులో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గెలిపించిన ప్రజలకు అభివృద్ధి తో రుణం తీర్చుకుంటా అని,ప్రజల అభీష్టం మేరకు వార్డు అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే. 5 ఏండ్ల లో ప్రతి వార్డుకు దాదాపు 2 కోట్ల వరకు నిదులు మంజూరు చేయటం జరిగింది అని,అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ రేణుక మొగిలి, కోలగని ప్రేమలత సత్యం ,కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ ,పట్టణ వార్డు నాయకులు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయల పట్టివేత



**మల్లాపూర్ డిసెంబర్01, ప్రజాజ్యోతి:** పేకాట ఆడుతున్నా ఆరుగురు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మల్లాపూర్ ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని చిట్టాపూర్,ధర్మారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయత సమాచారం మేరకు సోదరులు నిర్వహించగా ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.17785 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు సన్మానం



**కోనరావుపేట డిసెంబర్ 1 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే మార్కెట్ కమిటీ చైర్మన్ లను వైస్ చైర్మన్ లను డైరెక్టర్లను నియమించిన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి ప్రభాకర్ నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమింపబడ్డాడు. ఆదివారం మాజీ సర్పంచులు మాట్ల అశోక్, కొమ్ము స్వప్న దేవరాజ్, ప్రభాకర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. వారి వెంట బుర్ర స్వామి, తాళ్లపల్లి దేవరాజ్, తాళ్లపల్లి జీవన్, దేవయ్య, కీర్తి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం





**కోరుట్ల డిసెంబర్ 01 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణానికి చెందిన భోగ చక్రహర్ష జన్మదిన శుభ సందర్భంగా పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో గాంధీరోడ్ లోని వారి నివాసంలో శనివారం అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వా మియే శరణం అయ్యప్ప..శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్య ప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో పడిపూజ మహోత్సవం మా ర్మో గింది.పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.

## జామ మసీద్ కమిటీ అధ్యక్షునిగా ఎండి రఫీ



**మల్లాపూర్, డిసెంబర్01,ప్రజాజ్యోతి:** మండలకేంద్రంలోని జామా మసీద్ కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ రఫీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షునిగా షేక్ పాషా,కోశాధికారిగా ఎండి అప్సర్ షేక్ రఫీ,ప్రధాన కార్యదర్శిగా షేక్ చాంది, సంయుక్త కార్యదర్శి గా ఎండి అంకుశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎండి రఫీ మాట్లాడుతూ తన పై ఉన్న నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ అమ్మాయికి రూాలు 10 వేలు అందజేసిన సామాజిక సేవకులు సూర శివశంకర్



**జగిత్యాల బ్యూరో ప్రజా జ్యోతి:** తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. తండ్రి అనారోగ్యంతో గత నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందగా 9వ తరగతి చదువుతున్న ఇస్లావత్ నవ్యశ్రీ అనాథగా మారింది. వార్త పత్రికల ద్వార సమాచారం తెలుసుకున్న జగిత్యాల జిల్లా పట్టణ సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం నిమ్మపెల్లిగ్రామానికి వెళ్ళి ఇస్లావత్ భాస్కర్ – భారతి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, అనాథగా మారిన నవ్యశ్రీకి రూ॥ 10 వేలు ఆర్థిక సహాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నవ్యశ్రీ చదువు కోసం మరొక వ్యక్తి గుప్తదానంగా రూ॥ 5 వేలు విరాళంగా అందించారు.సంతోషంగా బ్రతుకుతున్న వీరి జీవితం విధి వక్రీకరించి భాస్కర్ –భారతి దంపతులు మృతి చెందగా కూతురు బోరున విలపించింది. సూరజ్ శివశంకర్ నవ్యశ్రీకి ధైర్యం చెప్పిశ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి బాలక్రిష్ణ,కారంగుల లక్ష్మన్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ మృతి తీరనిలోటు

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమేశ్వర్

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 01 ప్రజా జ్యోతి:** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ గుండె పోటుతో మరణించడం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరనిలోటని జగిత్యాల జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు.బాల మల్లేష్ మృతికి భూమేశ్వర్ సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి దశ నుండి యువజన నాయకుడిగా, సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి , ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి , జాతీయపార్టీ కౌన్సిల్ సభ్యుడుగా పనిచేసి ప్రజల్లో, పార్టీలో మంచి గుర్తింపు పొందారని గుర్తు చేసుకున్నారు. వారి హట న్మరణం పార్టీకి తీరనిలోటని చెబుతూ మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీపీఐ మండల కన్వీనర్ శనిగరపు ప్రవీణ్, సీపీఐ మండల నాయకులు రాచర్ల సురేష్, బొమ్మెన పురుషోత్తం, సుంకే ప్రకాష్, దుడ్డేలా మల్లేష్, బరిగేలా సురేష్, మంతెన రాజు, మంతెన స్వామిలు మల్లేష్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

## నూతన ఏఎస్ఐ 'మసూద్ అహ్మద్ సిద్ధిఖీ' బాధ్యతల స్వీకరణ



**కోరుట్ల డిసెంబర్ 01 ప్రజాజ్యోతి** కోరుట్ల పోలీస్ స్టేషన్ లో నూతన ఏఎస్ఐగా మసూద్ అహ్మద్ సిద్ధిఖీ శనివారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఏసిబి విభాగంలో విధులు నిర్వర్తించిన అహ్మద్ సిద్ధిఖీ కోరుట్ల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు.

# వీఎన్నార్ పట్టభద్రుల ...

# ఆత్మీయ సమ్మేళనం ఆదరహో

(మొదటి పేజీ తరువాయి...)

ఓటర్లుగా, భద్రత లేని వ్యక్తులుగా తయారయ్యారని, కనీసం సాధారణ ఓటరుకు ఉన్న గౌరవం కూడా ఈ ప్రభుత్వాలు, పార్టీలు పట్టభద్రులకు ఇవ్వడం లేదన్నారు. దీనికి కారణం పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతు పటిష్టమైంది కాకపోవడం. పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న వాళ్ళు ఎమ్మెల్సీ గా ఉండకపోవడమే అన్నారు. స్వామి వివేకానంద, భగత్సింగ్ స్ఫూర్తితో, డా.బి ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు ఫులే, సావిత్రిబాయిపులే ఆశయసాధనకై, నా ప్రయాణం సాగిస్తానని తెలిపారు. రాజకీయాల్లోకి ట్రెండ్ సృష్టించడానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు పట్టభద్రుల ఎన్నికల పేరిట అభ్యర్థులు కనీస ఎజెండాను కూడా ప్రకటించకపోవడం దురదృష్టకరం. అన్నారు. పట్టభద్రుల ఓట్లను అడిగే చాలమంది అభ్యర్థులకు పట్టభద్రులను తయారు చేసిన అనుభవం, వారికి ఉపాధి కల్పించే ముందుచూపు లేకపోవడం మనదౌర్భగ్యం అన్నారు. ఒక విద్యా సంస్థల యజమానిగా చేయలేని అనేక పరిష్కారాలు రాజకీయం ద్వారానే పరిష్కరించబడతాయి. ఈ సమస్యలకు సాధ్యమయ్యే మార్గమే పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రతినిధిగా శాసనమండలిలో అడుగుపెట్టి పట్టభద్రులు గొంతుకను వినిపించాలని నిర్ణయించుకున్నాను. అందుకే కరీంనగర్– నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ యొక్క ఆశీర్వాదంతో పోటీ చేస్తున్నాను. గత 3 నెలల నుండి ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవేట్ ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగిందని, అనేక సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సమస్యలను మాత్రమే చెప్పడం కాదు. గత పాలకులు చేసిన మోసాలనుకూడా చెప్పారని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు వివిధ దేశాలల్లో, రాష్ట్రాలలో ఉన్నత హెరీదాలలో స్థిరపడడం ఒక విద్యాసంస్థల యజమానిగా చాల గర్వ కారణం అన్నారు. అలాగే కొన్ని రోజులుగా చేస్తున్న పర్యటనలో ఎన్నో సమస్యలు. అభ్యర్ధనలు విన్నాను. చూశానని తెలిపారు. రాష్ట్రంలో గత 10 సంవత్సరాలలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. ఉత్తర తెలంగాణలో ఉన్న శాతావాహన తెలంగాణ యూనివర్సిటీలను ఉ స్మానియా యూనివర్సిటికి దీటుగా అభివృద్ధి చేయడంలో కృషిచేస్తానని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో పని చేస్తున్నా వారందరికి హెల్త్ కార్డు సదుపాయం కల్పించడంలో పూర్తిగా సహకారం అందిస్తానన్నారు. ఆదిలాబాద్లో ప్రత్యేక యూనివర్సిటీ లేని కారణంగా విద్యార్థులు, విద్యాసంస్థలు అనేక సమస్యలు ఎదురుకుంటూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ ఏర్పాటు కృషిచేస్తానని తెలిపారు. జేఎన్టీయు కొండగట్టు కు యూనివర్శిటి హెదా కల్పించడంలో కృషిచేస్తానని తెలిపారు. రెసిడెన్షియల్, గురుకుల మోడల్ స్కూల్ అధ్యాపకులకు 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపుకోసం కృషిచేస్తానని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 4డీఏ లు ఇప్పించెందుకు కృషిచేస్తానని తెలిపారు. 317 జివో ద్వారా ఉద్యోగులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని తెలిపారు..వారి వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలి చేయించెందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్మెంట్ సకాలంలో విడుదల కొరకు నావంతు కృషిచేసానని, పోటి పరీక్షలకు సిద్ధమౌతున్న నిరుద్యోగ యువత కోసం ఉచిత యాప్ ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ట్రైబ్రరీలకు సొంతభవనాలు వాటి డిజిటలైజేషన్ ఏర్పాటుకు కృషిచేస్తాను. లైబ్రరీలలో చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు భోజన వసతితో పాటు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు 24గంటలు లైబ్రరీ అందుబాటులో ఉంచుతూఅందుకోసం ముగ్గురు గ్రంథాలయ నిర్వహకులను నియమించడం కస్తూరిబా గాంధీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం కోసం కృషిచేస్తానని పేర్కొన్నారు. 2వ తేది నుండి కరీంనగర్లో ఉచిత టెట్ కోచింగ్ ఇప్పించడం జరుగుతుంది. రెసిడెన్షియల్ పాఠాశాలలో వార్డెన నియమాకం కోసం కృషిచేస్తానని చెప్పారు. గెస్ట్. కాంట్రాక్ట్, పార్ట్టైం, హెచ్బీటీ, కాకుండా ఒక నిర్దిష్టమైన వేతనాన్ని అమలు చేయుట కొరకు కృషిచేస్తానని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇంటర్వ్యూ పద్ధతిని నిలిపివేయాలన్నారు. ఎస్సీటీ, ప్రైవేట్ టీచర్స్, టీచర్ ఎమ్మెల్సీ ఓటుకు అర్హత కల్పించాలన్నారు. హైస్కూల్లో భోదిస్తున్న హింది. పండిట్లును పీజీటీలుగా గుర్తించాలన్నారు. అర్హత ఉన్న 11వ, 12వ భోదిస్తున్న అందరికి 'గెజిటెడ్ హెూదా కల్పించాలన్నారు. 8 టూ 5 టైమ్ ఉన్న గురుకుల పాఠశాల టైమింగ్ ని 9 టూ 5 కి మార్చాలన్నారు. ఎలాంటి స్వార్ధం లేకుండా 35 సంవత్సరాల నుండి ఎంతో మందికి అనేక వ్యవస్థలకు, సంస్థలకు వివిధ రూపాలలో సహాయ సహకార అందించినట్లు తెలిపారు. మూడు దశాబ్దాలుగా మీలో ఒక్కడిగా ఉన్నానని గుర్త చేశారు. ఇంకో మూడు దశాబ్దాలు కూడా రాజకీయాలకు అతీతంగా మీ కష్టాసుఖాలలో తోడు ఉండేవాడిని నేనేని తెలిపారు. అత్యధిక ఎన్రోల్మెంట్స్లో కరీంనగర్ను ఆగ్రస్థానంలో నిలిపిన పట్టభద్రులందరికి అభినందనలు తెలిపారు వివెన్ ఆర్ టీమ్ ద్వారా మొదటి దశలో దాదాపు 2,00,000 పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించడం జరిగిందని తెలిపారు. మీపై నమ్మకంతోనే ఎమ్మెల్సీ గా పోటీచేయడానికి మీ ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఎందుకంటే గత 34సంవత్సరాలలో మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్లోని ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో వివిధ విద్యాసంఘులు, ప్రజాసంఘాలు, పలు విద్యాసంస్థల యాజమాన్యలు, ప్రతినిధులు పాల్గొన్నారు.









